






పల్లవి. విరిసే అంధ్రావని వొంపుగ, సొంపుగ,
ధరణిపై నవరత్న - దివజేంద్ర పురిగ. ||విరిసే||

అనుపల్లవి. కమ్మని అమ్మగ, కన్న కల పంటగ,
సీమాంధ్రా తల్లిగ, సశ్యశ్యామలముగ. ||విరిసే||

1. నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు,
అలరు అనంతపుర, పక్రాశ, గుంటూరు, హొ
యల కృష్ణా, ఉభయ గోదారిశాఖ, శ్రీకా
కుళ, విజయ, సీమాంధ్ర సీమగ. ||విరిసే||

2. భువి స్వర్గ సీమగ, భవితవ్య స్పూర్తిగ,
నవ దివ్య శోభగ, నూతన వధువుగ,
కవితల వనముగ, కమనీయ మూర్తిగ ,
అవిరళానంద అమరేంద్ర పురిగ. ||విరిసే||

3. ఒప్పుల కుప్పగ, ఒయ్యారి భామగ,
చెప్ప నలవిగాని చందాల విరిగ,
ఒప్పగ తిరుమల వైకుంఠ పురముగ,
గొప్పైన మల్లీసు, నరసింగు క్షేత్రముగ.  ||విరిసే||

4. మన కలలు తీర్చేడి, మహనీయ మూర్తిగ,
అన్నము, నీడ, నీరిచ్చు దాతగ,
ఎన్నెనో కోర్కెలు తీర్చెడి వేల్పుగ,
కనుముందు కొచ్చె కొత్తాంధ్ర సీమ. ||విరిసే||

రమాకాంతరావు చాకలకొండ శనివారం, 28 జూన్ 2014

Visit: http://ramakantha.com / http://lordbalajisongs.com/